క్లుప్తంగా

తెలుగు కాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస: క్రోధి నామ సంవత్సర త్రైత సిద్ధాంత తెలుగు ఉగాది క్యాలెండర్ (త్రైతశకం -46)ను ఆమదాలవలస పట్టణంలో స్పీకర్, ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం తన ఇంటి వద్ద శుక్రవారం ఆవిష్కరించారు. క్యాలెండర్లను పలువురికి అందజేశారు. క్యాలెండర్ అందరికీ అర్థమయ్యేలా రూపొందించడం జరిగిందని త్రైతసిద్ధాంత-ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక శ్రీకాకుళం కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక శ్రీకాకుళం కమిటీ, బొద్దం కమిటీ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



అవగాహన కల్పిస్తున్న సీఐ వేణుగోపాలరావు

హిరమండలం: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజలు సహకరించాలని కొత్తూరు సీఐ ఆర్.వేణుగోపాలరావు అన్నారు. మండలంలోని కొమనాపల్లి గ్రామ ప్రజలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలన్నారు. హిరమండలం ఎస్సై జి.నారాయణస్వామి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఈవీఎంల వినియోగంపై అవగాహన



ఈవీఎంల పనితీరుపై అవగాహన కల్పిస్తున్న ఆర్వో

పాతపట్నం: ఎన్నికల విధుల బాధ్యతగా నిర్వహించాలని పాతపట్నం నియోజకవర్గం ఆర్వో మండల అప్పారావు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఈవీఎంల పనితీరు, ఉపయోగంపై మాస్టర్ ట్రైనర్స్‌కు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ నెల 30, మే 1వ తేదీన పాతపట్నం ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో నియోజకవర్గంలోని పీఓ, ఏపీఓలకు ఈవీఎంల వినియోగం, ఎన్నికల విధులపై శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఇందులో భాగంగా మాస్టర్ ట్రైనర్‌లకు ఈవీఎంల పనితీరు, ఉపయోగంపై అవగాహన కల్పించామని ఆర్వో తెలిపారు. ఏఆర్వో, తహసీల్దార్ ప్రసాదరావు, డీటీ వెంకటరమణ పాల్గొన్నారు.

నామినేషన్ల పరిశీలన పూర్తి



నామినేషన్లను పరిశీలిస్తున్న ఆర్వో ఎం.నవీన్

ఆమదాలవలస: స్థానిక తహసీల్దార్ కార్యాలయం (ఆర్ఓ)లో శుక్రవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.నవీన్ ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్లను పరిశీలించారు. ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించిన నామినేషన్ల స్వీకరణ కార్యక్రమంలో 19 మంది అభ్యర్థులు 31 నామినేషన్ల పత్రాలను(సెట్) అందించారన్నారు. వీటిలో తమ్మినేని వాణిశ్రీ, తమ్మినేని వెంకట చిరంజీవి నాగ్, సనపల సుజాత నామినేషన్లను తిరస్కరించారు. 16 మంది అభ్యర్థుల నామినేషన్లను మాత్రమే పరిగణలోకి తీసుకోవడం జరిగిందని రిటర్నింగ్ అధికారి తెలిపారు.

కొలతల మేరకు పనులు చేయాలి



ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ త్రివిక్రమరావు

కొత్తూరు: ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం ఉపాధి పనులు చేస్తే వేతనదారులకు రోజుకు రూ.300 వేతనం వస్తుందని ఎంపీడీఓ త్రివిక్రమరావు తెలిపారు. మండలంలోని కర్లెమ్మ ఆర్ఆర్ కాలనీలో గల ఊలయవాని చెరువు పనులను ఎంపీడీఓ శుక్రవారం పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. తప్పుడు మస్తర్లు వేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధి సిబ్బంది ఉన్నారు.

యంత్ర సాయం.. పండగలా వ్యవసాయం



- జిల్లాలో 291 యంత్ర సేవా పరికరాలు అందజేత
- రాయితీపై ట్రాక్టర్లు, వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు
- ఒక్కో ట్రాక్టర్‌కు రూ.2 లక్షల నుంచి రూ.4లక్షల వరకు రాయితీ



శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): వ్యవసాయం దండగ అంటూ సాక్షాత్తూ టీడీపీ అధినేత చంద్రబాబే అప్పట్లో వ్యాఖ్యానించారు. అందుకు తగ్గట్టే తెలుగు దేశం పాలనలో అన్నీ రైతు వ్యతిరేక నిర్ణయాలే ఉండేవి. అడపాదడపా కొన్ని పథకాలు అమలు చేసినా అందులోనూ అక్రమాలే. నిజమైన రైతులకు న్యాయం జరిగేది కాదు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చాక పరిస్థితి మారింది. అన్నదాత సంక్షేమమే లక్ష్యంగా పారదర్శకంగా పథకాలు అమలు చేస్తూ వ్యవసాయాన్ని పండగా చేశారు. అలాంటి పథకాల్లో డాక్టర్ వైఎస్సార్ యంత్రా సేవా పథకం ఒకటి. సాగు వ్యయం కట్టడి చేయడమే లక్ష్యంగా అర్హులైన రైతులకు రాయితీపై ట్రాక్టర్లు, యాంత్రీకరణ పరికరాలు అందజేసి సేద్యకారులకు సాయంగా నిలిచారు. టీడీపీ హయాంలో రైతు రథాల పేరిట కోట్లాది రూపాయల కుంభకోణం చేసి తెలుగు తమ్ముళ్లు జేబులు నింపుకున్నారు. ఈ పరిస్థితికి స్వస్తి పలికి పారదర్శకంగా యంత్రపరికరాలు అందించేందుకు శ్రీకారం చుట్టారు. గ్రామాల్లో సాగుసలహా కమిటీలు ఏర్పాటు చేసి ఒక్కో గ్రూప్‌కు అన్ని రకాల రాయితీలతో వ్యవసాయాంత్రీకరణాలు, రుణాలు అందించి ప్రోత్సాహమందించారు.

పథకం అమలు ఇలా..

డాక్టర్ వై.ఎస్.ఆర్. యంత్ర సేవా పథకం కింద



ఈ చిత్రంలో ఉన్న రైతు పేరు జలమాన హరికృష్ణ. పాతపట్నం మండలం పెద్ద లోగిడి గ్రామం. వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో వలస వెళ్లిపోదామనుకున్నారు. ఈ సమయంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పాలిట దేవుడిలా మారి వ్యవసాయాంత్రీకరణాలు రాయితీపై ఇచ్చేందుకు ముందుకొచ్చి బ్యాంకు రుణం సైతం అందించేందుకు అవకాశాన్ని కల్పించారు. దీంతో రూ.10లక్షల విలువైన ట్రాక్టర్‌ను రూ.5లక్షలు బ్యాంకు రుణం, రూ.4లక్షలు సబ్సిడీ, లక్ష సొంత డబ్బులు పెట్టి తీసుకున్నారు. ఇప్పుడు తన వ్యవసాయ పనులు చేసుకోవడంతో పాటు గ్రామంలో మిగతా రైతులకు అద్దెకు ఇస్తూ ప్రతి నెలా మంచి ఆదాయం పొందుతున్నారు.

సంవత్సరం	సీహెచ్‌సీ గ్రూపులు	రాయితీ (లక్షల్లో)
2021-2022	325 ఆర్‌బీకే స్థాయి+ 35క్లస్టర్‌స్థాయి	రూ.1323.52
2022-2023	306 ఆర్‌బికేస్థాయి+ 22 క్లస్టర్ స్థాయి	రూ.1294.537

మొత్తం 505 ట్రాక్టర్లు, 57 కంబైన్డ్ హార్వెస్టర్స్‌ను రైతులకు అందించారు. వరికోత, నూర్పిడి యంత్రాలను 40 శాతం రాయితీపై పంపిణీ చేశారు. ఒక్కో ట్రాక్టర్‌కు హార్స్‌పవర్ బట్టి రూ.2లక్షల నుంచి రూ.4లక్షల వరకు రాయితీ అందించారు. వరికోత, నూర్పిడి యంత్రానికి రూ.8.80 లక్షల రాయితీ వర్తింపజేశారు. ఐదురుగు చొప్పున ఉన్న గ్రూప్‌కి వ్యవసాయాంత్రీకరణాలు అందించారు. ప్రభుత్వం ఇచ్చే రాయితీ పోగా మిగిలిన సొమ్మును డీసీసీబీ బ్యాంక్ ద్వారా రుణం అందించారు. తీసుకున్న రుణాన్ని మూడు నెలలకోసారి గానీ, ఆరు నెలలకోసారి గానీ చెల్లించే అవకాశం కల్పించారు.

పారదర్శకంగా..



గతంలో వ్యవసాయ యంత్రపరికరాలు అద్దెకు తీసుకురావాల్సి వచ్చేది. వేలాది రూపాయలు ఖర్చయినా లాభం వచ్చేది కాదు. తెలుగుదేశం జెండా మోసినవారికే రైతురథాలు అందించారు. ఈ ప్రభుత్వంలో అలా కాకుండా అర్హతే ప్రామాణికంగా ప్రతి రైతుకు వ్యవసాయాంత్రీకరణ పరికరాలు అందించారు. వ్యవసాయం దండుగ కాదు పండుగ అని నిరూపించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి జీవితకాలం రుణపడి ఉంటాం.

– తమ్మినాన రామయ్య, సీతాపురం, వజ్రపుకొత్తూరు మండలం

31 మద్యం సీసాలు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యాన్ని ప్రదర్శిస్తున్న పోలీస్ సిబ్బంది

మెళియాపుట్టి: మండలంలోని చాపర గ్రామానికి చెందిన పొత్తంగి కృష్ణ ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన 31 మద్యం సీసాలను టెక్కలి ఎస్ఈబీ సీఐ రాజశేఖర నాయుడు ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఒడిశా మద్యం 4 బాటిళ్లు, అక్రమంగా నిల్వ ఉంచిన మరో 27 మద్యం బాటిళ్లు (9.5 లీటర్ల మద్యం) పట్టుబడినట్లు సీఐ తెలిపారు. ముందస్తు సమాచారంతో దాడులు నిర్వహించామని, అక్రమంగా మద్యాన్ని నిల్వ ఉంచి విక్రయిస్తున్నట్లుగా గుర్తించి పొత్తంగి కృష్ణను అరెస్ట్ చేశామన్నారు. ఈ దాడుల్లో డీటీఎఫ్ పలాస సీఐ రామచంద్ర కుమార్, టెక్కలి ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకు పరీక్ష కేంద్రం మంజూరు

పొందూరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేడ్కర్ విశ్వవిద్యాలయం డిగ్రీ పరీక్ష కేంద్రాన్ని మంజూరు చేసింది. విశ్వవిద్యాలయం ఆదేశాల మేరకు డిగ్రీ రెండు, నాల్గో సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 29 నుంచి వచ్చేనెల 16 వరకు నిర్వహించనున్నామని పొందూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ ఉదయలక్ష్మి శుక్రవారం తెలిపారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, విద్యార్థులు గమనించాలని కోరారు.

2 నుంచి వేసవి వెన్నెల శిబిరం

ఆమదాలవలస రూరల్: అక్కులపేటలో గల సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల వికాస్ వేసవి వెన్నెల శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సేవా సమితి సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ తరగతులు మే 2 నుంచి 6వ తేదీ వరకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నిర్వహించడం జరుగుతుందన్నారు. పిల్లల మనోవికాసానికి, విలువలతో కూడిన విద్యను అందించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ శిబిరాల్లో పాల్గొనేలా చూడాలన్నారు.

ఘనంగా సీతారామ మందిరం ప్రారంభోత్సవం



పూజల్లో పాల్గొన్న భక్తులు

బూర్జ: మండలంలోని ఉప్పినివలస గ్రామంలో సీతారామ మందిరం ప్రారంభోత్స మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక, కుంకుమ పూజలు చేశారు

ఓటు హక్కుపై అవగాహన



స్వీప్ పోస్టర్‌ను అతికిస్తున్న ఏపీఎం మనోరత్నం

పాతపట్నం: ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఏపీఎం పి.మనోరత్నం అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చిన విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల నోటీస్ బోర్డులో స్వీప్ పోస్టర్‌ను అతికించారు. ఏపీఎం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, లక్ష్మీరాజ్యం, సీసీఎస్‌లు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు



మజ్జిగ పంపిణీస్తున్న యువకులు

ఆమదాలవలస: పట్టణానికి చెందిన కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూజారిపేటలో శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ప్రతీరోజు మజ్జిగను అందజేస్తామని సంస్థ చైర్మన్ చిగురుపల్లి చిన్నూ తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు ప్రశాంత్‌భార్గవ్, లక్ష్మణ్, అనంత రామకృష్ణ, హరీష్, తేజ, రవి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వార్షిక బ్రహ్మోత్సవాలు



పూజలు చేస్తున్న అర్చకులు

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలోని కలెక్టర్ బంగ్లా సమీపంలో కళ్యాణ వేంకటేశ్వర దేవస్థానం 14వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకూర్మం దేవస్థానం ఆలయ అర్చకులు నల్ల దాసుబాబు, వరదాచారులు, కులశేఖరుడు, ఆలయ అర్చకులు బూరాడ కృష్ణామాచార్యులు ఆధ్వర్యంలో విశ్వక్షేన పూజ, ధ్వజారాహోన పూజలు చేశారు. శనివారం ఉదయం విశేష హోమాలు, సాయంత్రం కల్యాణ మహోత్సవం నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం ఉదయం చక్రస్నానం, మధ్యాహ్నం అన్నదానం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షులు లోకనాథం నందికేశ్వరరావు, అధ్యక్ష కార్యదర్శులు మంత్రి యోగేశ్వరరావు, బెహరా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఔషధ వ్యాపారులు నిబంధనలు పాటించాలి

నరసన్నపేట: ఔషధ వ్యాపారులు నిబంధనల కు విరుద్ధంగా మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టెక్కలి ఔషధ నియంత్రణ అధికారి ఎస్.యుగంధర్ హెచ్చరించారు. నరసన్నపేటలోని మారుతీనగర్ మొదటి వీధిలో ఉన్న మెడికల్ షాపులో నిర్వహించిన తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా ఆస్టోడెక్స్ ఆయుర్వేదిక్ ఆర్థో ఆయిల్ అమ్మకా లు చేపట్టడాన్ని గుర్తించి కేసు నమోదు చేసిన ట్లు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మందు కీళ్ల వాతం అదుపు చేస్తుందని దానిపై ముద్రించడం ఔషధ నిబంధనలకు విరుద్ధమన్నారు. దీంతో దుకాణంలో తనిఖీలు చేపట్టగా ఆ ఆయిల్‌ను గుర్తించామన్నారు. దీనిపై కేసు నమోదు చేశామన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం

- ఆమదాలవలస, పాతపట్నం ఎమ్మెల్యే అభ్యర్థులు తమ్మినేని సీతారాం, రెడ్డి శాంతి
- ప్రచారానికి అపూర్వ స్పందన



ఆమదాలవలస: సొట్టవానిపేటలో కరపత్రం అందజేస్తున్న తమ్మినేని సీతారాం



మెళియాపుట్టి: గొర్ద గ్రామంలో గిరిజన మహిళలతో కలిసి కుళాయి నీరు పడుతున్న పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఆమదాలవలస: సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమం సాధ్యమని ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ 5వ వార్డు సొట్టవానిపేట, పంతులపేట, అక్కివలస గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, పేరాడ తిలక్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమని పాతపట్నం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతి అన్నారు.

➔ మెళియాపుట్టి మండలంలోని మూలనేలబొంతు, గొర్ధ, డబారు, పద్ద, సానిపాలెం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఐదేళ్లలో సీఎం జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమాల పథకాలను చూసి ఓటు వేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో పాతపట్నం ఎమ్మెల్యేగా తనను, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు.

➔ ఆమదాలవలస రూరల్: ఆమదాలవలస మండలంలోని వెదుళ్లవలస, తురకపేట గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుంటేనే సంక్షేమం పారదర్శకంగా ప్రజలకు అందుతుందన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

➔ కొత్తూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే గిరిజనులకు న్యాయం జరుగుతుందని కొత్తూరు పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ అన్నారు. మండలంలోని సోలిపితోపాటు పలు గిరిజన గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

➔ బూర్జ: మండలంలోని అన్నంపేట, తిమడాం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యేగా తమ్మినేని సీతారాంను, శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

➔ హిరమండలం: హిరమండలంలోని పెద్దకోరాడ, మైత్రీ కాలనీలో పాతపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతి తనయుడు ఓం శ్రీకృష్ణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాతపట్నం నియోజకవర్గ ప్రజలంతా మా కుటుంబమని అన్నారు. వీరఘట్టం జెడ్పీటీసీ సభ్యురాలు పాలవలస ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.



ఆమదాలవలస: సొట్టవానిపేటలో ప్రచారం నిర్వహిస్తున్న తమ్మినేని సీతారాం



మెళియాపుట్టి: పద్ద గ్రామంలో వృద్ధురాలి ఆశీర్వచనాలు తీసుకుంటున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు: సోలిపి గిరిజన గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ సూర్యనారాయణ



ఆమదాలవలస: అక్కివలసలో ప్రచారం నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



హిరమండలం: హిరమండలంలో ప్రచారం నిర్వహిస్తున్న పాలవలస ఇందుమతి, రెడ్డి ఓం శ్రీకృష్ణ



బూర్జ: తిమడాంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆమదాలవలస రూరల్: వెదుళ్లవలసలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చిరంజీవినాగ్